# మక్క రాజుపేట గ్రామంలో బయటపడిన పురాతన విగ్రహాలు





**చేగుంట జనవరి 14 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం మకరాపేట గ్రామంలో పురాతన దేవాలయాలు గ్రామ సర్పంచ్ భర్త పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు అందరూకలిసి అక్కడికి వెళ్లి జెసిబి సహాయంతో చెట్లను చీదును అంత శుభ్రం చేయడం జరిగినది. సర్పంచ్ భర్త గ్రామ ప్రజలు మాట్లాడుతూ మా తాతలు అక్కడ గుడిలు ఉండేవి అని అన్నారు.ఇక్కడికి మేము చూసేసరికి చాలా చెట్లు పొదలతో నిండిపోయి ఉన్నా గుడిలు గజ స్థంభం ఉన్నాయి మేము జెసిబి సహాయంతో అంత శుభ్రం చేయగా కాలభైరవ స్వామి విగ్రహం,శివాల యము,నంది విగ్రహం, కానిపాక వినాయక విగ్రహం, ఆంజనేయస్వామి, గజ స్థంభం, లాంటివి బయటపడ్డాయి. వీటిని చూస్తుంటే చాలా సంవత్సరాల క్రితం విగ్రహా లు గుడి కూడా చాలా పురాతనంగా ఉన్నవి తమ పూర్వీకులు చెప్పిన ఘన చరిత్రకు ఇవి సాక్షాలని గ్రామస్తులంతా ఈ పురాతన ఆలయాలను పునరుద్దాలించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భర్త సురేష్ రెడ్డి పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు యువకులు పాల్గొనడం జరిగినది

# చైనా మాంజ తగిలి మహిళ కుడి కాలికి తీవ్రగాయం




**చేగుంట జనవరి 14 మెదక్ టుడే న్యూస్** ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను వినియోగించడంతో చేగుంట మండల కేంద్రంలో ఓ మహిళ కుడి కాలుకి తీవ్ర గాయాలు అయిన ఘటన బుధవారంచోటు చేసుకుంది.పంతంగి ఎగురవేసిన సమయంలో చైనా మాంజా తగలడంతో చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామానికి చెందిన చేరి మన్నెమ్మ కుడి కాలికి లోతైన గాయాలు ఏర్పడి అధిక రక్తస్రావం జరిగింది. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన మహిళను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రభుత్వం వాడకంపలుమార్లు హెచ్చరించినప్పటికీ చైనా మాంజా కొనసాగుతుండటంపైస్థానికులుఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి ఘటనలు మరిన్ని జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.స్థానిక ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి ప్రతి ఒక్క షాపు దగ్గరికి వెళ్లి ఎవరైనా చైనా మాంజ అమ్ముతే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు

# బీరంగూడ గుట్టపై అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

**- తొలి స్లాబ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**-3 కోట్ల అంచనా వ్యయంతో ఆలయ నిర్మాణం**





**అమీన్ పూర్ : జనవరి: 14 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన బీరంగూడ గుట్టపై నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ పనుల్లో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. బుధవారం ఉదయం ఆలయ మొదటి స్లాబ్ నిర్మాణ పనులను పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు.?భక్తిభావం పెంపొందించుకోవాలి:ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సుమారు 3 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ ఆలయ నిర్మాణాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో చేపడుతున్నట్లు తెలిపారు. నేటి తరం యువత ఆధ్యాత్మికతను అలవర్చుకుని, భక్తి మార్గంలో నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మహత్తర కార్యంలో భక్తులు, స్థానికులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆలయ పూర్తిస్థాయి నిర్మాణానికి తన వంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, అమీన్పూర్ ఎంపీపీ దేవానందం, అమీన్పూర్ మాజీ కౌన్సిలర్స్, కృష్ణ, చంద్రకళ గోపాల్, ప్రమోద రెడ్డి, బోయిని బాలమణి బాలరాజ్, మాజీ కో ఆప్షన్ నెంబర్ తలారి రాములు, సదువు మల్లేష్ ముదిరాజ్,మాజీ ఎంపీటీసీ అనిల్, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కొల్లూరు యాదగిరి ముదిరాజ్, జ్ఞానం ముదిరాజ్, కుమార్ ముదిరాజ్, జీతయ్య, అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ నిర్మాణ పనులు వేగంగా సాగడంపై స్థానిక భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మహిళా సంఘాల ఆధ్వర్యంలో సర్పంచ్,ఉపసర్పంచ్ కు సన్మానం



**చేగుంట జనవరి 14, మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం చందాయిపేట్ గ్రామ నూతన పాలకవర్గాన్ని,గ్రామ మహిళా సంఘాల ఆధ్వర్యంలోబుధవారం ఘనంగా సన్మానించారు. సి ఏ, కవిత, వీఓ రమ్య, సంఘం అధ్యక్షులు బోనాల జ్యోతి ఆధ్వర్యంలో నూతన పాలక వర్గాన్నిశాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా, ఉపసర్పంచ్ పబ్బ నగేష్ గుప్తా, సాయిబాబా, సూరం రమ్య, మంగలి మమత, మంగలి అరుణ, చిట్టబోయిన సునీత, తాలూకా యాదమ్మ వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# పటాన్‌చెరులో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**- అంగరంగ వైభవంగా 'ఎండిఆర్ ఫౌండేషన్ల కైట్ ఫెస్టివల్**

**- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**- జబర్దస్త్ టీం కామెడీ, సింగర్ల పాటలతో హోరెత్తిన ప్రాంగణంలి**









**?పటాన్‌చెరు: జనవరి: 14 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలో సంక్రాంతి పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాదిరి పృథ్వీ రాజు నిర్వహించిన 'కైట్ ఫెస్టివల్ల యువత, ప్రజల కేరింతల మధ్య అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, నిర్వాహకులను అభినందించారు.ఈ కైట్ ఫెస్టివల్‌లో జబర్దస్త్ కామెడీ టీం మరియు గబ్బర్ సింగ్ గ్యాంగ్ తమదైన శైలిలో కామెడీ పంచుతూ ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించారు. ప్రముఖ సింగర్లు పాడిన మాస్ పాటలు, లైవ్ డీజే సెటప్ పండుగ వాతావరణంలో జోష్ నింపాయి. డీజే పాటలకు యువతీ యువకులు ఉత్సాహంగా స్టెప్పులేస్తూ, రంగురంగుల పతంగులను ఎగురవేస్తూ పండుగను ఎంజాయ్ చేశారు. నియోజకవర్గంలోని నలుమూలల నుండి ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావడంతో పటాన్‌చెరు పట్టణం జనసందడిగా మారింది.కైట్ ఫెస్టివల్‌లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో 'జబర్దస్త ్ కొమరక్క తనదైన ఆటపాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. తన మార్కు తెలంగాణ యాసతో, జానపద పాటలతో ఆమె చేసిన ప్రదర్శన వేదికపై సందడి నింపింది. కొమరక్క వినోదభరితమైన మాటలు, పాటలకు యువతతో పాటు పెద్దలు కూడా కేరింతలు కొడుతూ ఎంజాయ్ చేశారు.?ఈ సందర్భంగా కొమరక్క మాట్లాడుతూ.. పటాన్‌చెరు గడ్డపై సంక్రాంతి సంబరాలు ఇంత ఘనంగా జరగడం సంతోషంగా ఉందని, తమను ఆహ్వానించిన మాదిరి పృథ్వీ రాజ్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఆమె ప్రదర్శనతో కార్యక్రమ ప్రాంగణం మొత్తం చప్పట్లు, ఈలలతో మారుమోగిపోయింది..కార్యక్రమ నిర్వాహకులు మాదిరి పృథ్వీ రాజు మాట్లాడుతూ.. మన తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూ, ప్రజలందరూ ఒకే చోట చేరి ఆనందంగా గడపాలనే ఉద్దేశంతో ఈ కైట్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వేడుకను ఇంతటి ఘన విజయం చేసిన ప్రజలకు, సహకరించిన టీమ్ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జబర్దస్త్ నటులు మాట్లాడుతూ.. తమను ఈ వేడుకకు ఆహ్వానించిన నిర్వాహకులు మాదిరి పృథ్వీ రాజ్ గారికి, ఎండిఆర్ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.?"సంక్రాంతి పండుగ వేళ పటాన్‌చెరు ప్రజల మధ్య ఇంత ఘనంగా సంబరాలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇక్కడి ప్రజల ఉత్సాహం, ఆదరణ మమ్మల్ని ఎంతో ఆకట్టుకున్నాయి. ఇంతటి భారీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, అందరిలో పండుగ జోష్ నింపిన పృథ్వీ రాజ్ గారికి అభినందనలు" అని వారు పేర్కొన్నారు. అనంతరం తమ కామెడీ స్కిట్లతో ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ఎం.డి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# గ్రీన్ మెడోస్ కాలనీలో అట్టహాసంగా భోగి సంబరాలు

**- రంగురంగుల ముగ్గులు, భోగి మంటలతో పండుగ కోలాహలం**

**- పాల్గొన్న అమీన్ పూర్ సర్కిల్ ఐ ఎన్ సీ జనరల్ సెక్రెటరీ దండు నిర్మల రమేష్ యాదవ్**





**?అమీన్‌పూర్: జనవరి : 14 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని గ్రీన్ మెడోస్ కాలనీలో భోగి సంబరాలు అంబరాన్నంటాయి. కాలనీవాసుల ఆధ్వర్యంలో అమీన్పూర్ సర్కిల్ ఐఎన్‌సీ జనరల్ సెక్రెటరీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి టెంపుల్ కమిటీ మెంబర్ దండు నిర్మల రమేష్ యాదవ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.?కోలాహలంగా భోగి మంటలు:తెల్లవారుజామునే కాలనీవాసులందరూ కలిసి సంప్రదాయబద్ధంగా భోగి మంటలు వేసి పండుగను ప్రారంభించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా బీరంగూడ శివాలయ మాజీ చైర్మన్ తులసి రెడ్డి , అమీన్‌పూర్ సర్కిల్ ఐఎన్‌సీ జనరల్ సెక్రెటరీ దండు రమేష్ యాదవ్ హాజరై కాలనీవాసులతో కలిసి పండుగ జరుపుకున్నారు.ఈ సందర్భంగా దండు నిర్మల రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ మన సంస్కృతికి నిలువుటద్దమని పేర్కొన్నారు. ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేయడం, చిన్నారులకు భోగి పళ్లు పోయడం, కుటుంబ సభ్యులందరూ కలిసి పిండి వంటలతో సంతోషంగా గడపడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. పాత ఆలోచనలను, అలవాట్లను భోగి మంటల్లో ఆహుతి చేసి, కొత్త వెలుగులతో జీవితాన్ని ప్రారంభించడమే ఈ పండుగ అంతరార్థమని వారు వివరించారు.?చిన్నారులు ఉత్సాహంగా గాలిపటాలు ఎగురవేస్తూ పండుగ జోష్‌ను రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, చిన్నారులు, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు భోగి శుభాకాంక్షలు తెలుపుకున్నారు..

